పుట్టింటికి వెళ్ళిపోవా లనిపించేది. వీణ కోరికమేరకు కుమార్ పార్వతమ్మ పనుల నిమిత్తం పనిమనుషులను ఏర్పాటుచేసినా, కావల్సిన వాళ్ళకే అసహ్యం కల్గించే పనులు పనిమనుషులైనా ఎన్నా



ళ్ళుని చేస్తారు? అందుకే ఎవరూ సరిగా పనిలో ఉండేవారు కారు.

కొద్దిరోజుల్లోనే అత్తగారి మంచితనం అంతా మరిచిపోయి, ఆమెని చూస్తేనే ఒళ్ళు కంపరం ఎత్తసాగింది వీణకి.

ఈ కొంపలో ఈ అడ్డమైన చాకిరీ నేను చేయలేనంది. "ఉన్నదాంట్లోనే మావాళ్ళు నన్ను ముద్దుమురిపెంగా పెంచారు. కానీ, ఈ విధంగా నేనెప్పుడూ కష్టపడలేదు. మిమ్మల్ని కట్టుకున్న పుణ్యాన్నే ఈ కష్టాలన్నీ!" కంట తడి పెట్టుకుని మొగుడితో చెప్పుకుంది వీణ.

తను వలచి వరించిన ముద్దుల భార్య కంట నీరు చూడలేక తనూ బాధపడ్డాడు కుమార్.

"మరేం చేద్దాం, వీణా! నువ్వు బాధపడ్డంమాత్రం నా కిష్టమా?"

"మనసుంటే మార్గ ముండకపోదు! నా కీ చాకిరి తప్పించడానికి ఏదైనా మార్గం ఆలోచించండి."

కుమార్ అరనిమిషం తర్వాత, "అక్కడికీ పనిమనుషులను ఉంచుతున్నాం గదా! వాళ్ళేమో ఉండి చావట్లేదు. ఇంకేం చేయాలో నాకు తోచట్లేదు, వీణా!"

"మనం వేరే ఉంటే బాగోదు. పోనీ మీ జాబ్ వేరే ఊరికి ట్రాన్స్‌ఫర్ చేయించుకోండి. అప్పుడు నా కీ చెర వదులుతుంది." వీణ సంతోషంగా అన్నది.

వీణ ఐడియాకు కుమార్ కూడా తల ఆడించాడు. అంతేగానీ, తన సంత ప్రేమగా పెంచి, తననింతటి వాణ్ణి చేసిన తల్లిని వదిలి వేరే ఊరు వెళ్ళడం బాగుంటుందా అనే ఆలోచన రాలేదు.

13-3-85

ఎందుకు వస్తుంది? ఇప్పుడు భార్య వంచి ఇచ్చే ప్రేమలో మునిగి తేలుతున్నాడు గనుక, తన తల్లి చిన్ననాటి నుంచి తనకి వంచి ఇచ్చిన ప్రేమంతా ఏనాడో మరిచిపోయాడేమో?

తనకు ఉద్యోగం వచ్చేవరకు చాలా పేద కుటుంబం కాబట్టి, తనకు ఉద్యోగం వచ్చిన ఈ సంవత్సరం నుంచి ఖర్చులకుపోగా మిగిలిన డబ్బుతో ఇంటికి కావల్సిన సామానులు, ఫర్నిచరూ కొనటానికే వినియోగించాడు కానీ ఏమాత్రం వెనకేయలేదు.

"నీ ఐడియా బాగానే ఉంది కానీ, ట్రాన్స్‌ఫర్ చేయించుకోవడానికి మాబా ్‌సకి రెండు మూ డు వేలైనా ఇవ్వంది పని కానివ్వడు. మన దగ్గరంత డబ్బులేదు కదా?"

"దానిదేముంది. మీకు తెలి ిసనవా ళ్ళవరి దగ్గరనయినా అప్పుచేయండి."

మరునాడు అప్పుకోసం తనకు తెలి ిసన వ్యాపారి దగ్గరికి వెళ్ళాడు కుమార్.

xx xx xx

రఘునాథం స్నేహితుడు పరంథామయ్య. అతను పార్వతమ్మను పరామర్శించటానికి వచ్చాడు. ఆ బాగోగులు అడిగి తెలుసుకున్నాడు. ఆ తరువాత, "కుమార్ కేమన్నా సమస్య లున్నాయా"-పరంథామయ్య ప్రశ్న.

"సమస్యలా...పాడా! బంగారంలాంటి ఉద్యోగ ముంది...కోరిన పెళ్ళా ముంది. హాయిగా బ్రతుకుతున్నాడు." రఘునాథం.

"మరయితే అప్పుచేయాల్సిన అవసరం వాడి కేమొచ్చిందో నా కర్థం కావట్లేదు."

"వాడు అప్పుచేయడ మేంటి?!"

"ఏమో మరి! నాకు పనిబడి వడ్డీలకిచ్చే అతని దగ్గరి కెళితే, కుమార్ అతన్ని. అప్పడుగుతూ కనిపించాడు."

"నాతో మాటవరసకైనా చెప్పలేదు. అయినా, వీడి కంత అవసరమేమొచ్చింది?" అంటూ తల పంకించాడు రఘునాథం.

అదే సమయాన కుమార్ ఆఫీసు నుండి ఇంటికొచ్చాడు.


"బాబూ! వడ్డీ వ్యాపారస్తుడి దగ్గరికి అప్పుకెళ్ళావట! వాడికి వడ్డీలు కట్టగలమనేనా? అంతగా అవసరమైతే నా గాజులు ఇచ్చేదాన్నికాదా?" తనకు కొడుకు ఉద్యోగం వచ్చిన కొత్తలో చేయించిన బంగారు గాజుల వంక చూసుకుంటూ రవ్వంత కోపం. ఆప్యాయత మిళితంచేస్తూ అన్నది పార్వతమ్మ.

'ఈ ముసలాయ నొచ్చి సంగతంతా ఊదేసుంటాడు' అని మనసులో అనుకుని, పరంథామయ్య వంక గుర్రుగా చూశాడు కుమార్. బంగారు గాజులు తీసుకోమని తల్లి అనేసరికి, తల్లికి తన మీద ఉన్న ప్రేమ గుర్తుకొచ్చి ఓ క్షణంపాటు ఆమె వంక ఆరాధనగా చూశాడు కుమార్.

"ఏరా! ఇప్పుడు నీకు అప్పు చేయాల్సినంత అవసర మేమొచ్చింది?" రఘునాథం.

కుమార్ కేమని సమాధానం చెప్పాలో తోచలేదు. బిత్తరచూపులుచూస్తూ, తడబడుతూ-"ఏంలేదు! ఏం లేదు!...అ...దే! అదే!" మాటలు నత్తిగా వస్తున్నాయి.

భర్త అవస్థను గమనించిన వీణ, "ఏంలేదు, మామయ్యగారూ! ఆయన్ని మరో ఊరికి ట్రాన్స్‌ఫర్




చేయబోతున్నారు. ఈ పరి ిస్థతిలో మిమ్మల్ని వదిలి వెళ్ళలేక, ఆ ట్రాన్స్‌ఫర్ తనకు తప్పేట్లు చేయటానికి వాళ్ళాఫీసరు కివ్వడానికి మూ డు నాలుగు వేలు కావాల్సొచ్చి!" అబద్ధం చెప్పినా అతికినట్లు చెప్పింది.

వీణ వంక మెచ్చుకోలుగా చూశాడు కుమార్. 'అవు'నన్నట్లు తల్లిదండ్రుల వంక చూశాడు

రఘునాథం ఆలోచిస్తున్నట్లు మౌనంగా కూర్చున్నాడు. పార్వతమ్మమాత్రం తలొంచుకుని కూర్చున్న కొడుకుతో-"మామీద నీ కెంత ప్రేమరా, పిచ్చి తండ్రీ..." ఈ మాట వినగానే కొరడాతో చెళ్ళున కొట్టినట్లు, విష గుళిక గొంతులో అడ్డుపడినట్లు తడబడుతూ బాధగా విస్ఫారిత నేత్రాలతో తల్లి వంక చూ ిస తల వంచుకున్నాడు కుమార్.

"ఇప్పటివరకూ నిన్ను మాలేమి వల్ల బంగారు ముద్దలతో పెంచలేక పొయ్యాం. ఇప్పుడిప్పుడే నీ జీవితం సుఖంగా నడుస్తూంది. అలాంటిది మాకోసం అప్పుచే ిస కష్టాల ఊబిలోకి దిగవద్దు, బాబూ! మేము రేపో, మాపో కాటికి పోయే వాళ్ళం; మాకోసం నువ్వు బాధపడక హాయిగా వాళ్ళు పంపించే చోటుకు వెళ్ళు. మా తిప్పలు మేమే ఎలాగో పడతాం. నువ్వు సుఖంగా, సంతోషంగా ఉంటేనే మాకు తృప్తి. అప్పేమన్నా తీసుకుంటే వెంటనే ఇచ్చెయ్యి." పార్వతమ్మగారు ప్రేమతో, ఆప్యాయంగా అన్నారు.

ఆ కరుణామయి మాటలకు కుమార్ హృదయం ఆర్ద్రమైంది. ఆ పవిత్ర ప్రేమమూ ర్తికి అబద్ధాలు చెప్పి, వంచించడానికి ప్రయత్నించినందుకు ిసగ్గుతో కుంచించుకుపోయాడు. బాధతో గుండె బరువెక్కింది కుమార్‌కి.

తల్లితండ్రులతో ఏమీ మాట్లాడకుండా మౌనంగా లోపలి గదిలోనికి నడిచాడు కుమార్.

"దయగల తల్లిని మించిన దైవములేదురా...ఎన్ని లోకములు వెదికి చూ ిసనా లేనే లేదురా..." శ్రావ్యంగా మృదుమధురంగా రేడియోనుంచి పాట వినిపిస్తున్నది.

కుమార్ ఆ పాట విని, 'అవును! నిజంగానే నాకు నా తల్లిని మించిన దైవం లేదు. దైవంలాంటి తల్లి ముందు కళ్ళు మూ సుకుపోయి, స్వార్థంకోసం దొంగ భక్తునిలా ప్రవర్తించాను. ఆ తల్లి తన అమృత హస్తాలతోనే నాకు గోరు ముద్దలి కలిపి, ప్రేమతో నిమిరి, నాకోసం ఇరవై నాలుగ్గంటలూ శ్రమించి, న న్నింతటి వాణ్ణి చే ిసంది. ఇప్పుడు ఆ అమృత హస్తాలకే శక్తి క్షీణించి, నిస్సత్తువతో జీవంలేనట్లు పడిపోతే నా శక్తికొలది చేయూతనిస్తూ ఆమె నా మీద చూపిన ప్రేమంతా ఆమె మీద చూపవల ిసన నేను, ఆమెకంట్లో కారం చల్లి, ఆ అమృత హస్తాలమీంచి నిర్దయగా నడిచి పోవాలని చూశాను. నా పాపానికి ప్రాయశ్చిత్తంలేదు. నన్ను ముక్కలు ముక్కలుగా నరికినా పాపంలేదు. ఆమె కాళ్ళమీదపడి క్షమించమని కోరితేగాని, నా బాధ తీరదు.' మూ గగా ఆక్రోశించింది కుమార్ హృదయం. తల్లి దగ్గర కెళ్ళడానికి కుమార్ లేచాడు.

అప్పుడే లోనికొస్తూ వీణ కనిపించింది. "నా మాటల్ని వాళ్ళు నమ్మేశారు. మీరు ప్రయత్నించటమే ఆలస్యం. మన మిక్కణ్ణుంచి బయటపడితే, వాళ్ళ గొడవ ఎలాగో వదిలించుకోవచ్చు" అంటూ సంతోషంగా కుమార్ భుజాల మీంచి తన చేతులు వెనక్కి పోనిస్తూ అంది వీణ.

అంతే! దట్టంగా అలుముకున్న కారుమబ్బులన్నీ గట్టి గాలి వీ స్తే చెల్లాచెదురయినట్లు-పశ్చాత్తాపంతో అప్పటివరకు తల్లిని గూర్చి ఆలోచించిన కుమార్ ఆలోచనలన్నీ ప్రేయ ిస సంతోషాన్ని చూ సేసరికి చెల్లాచెదురైపోయాయి. రెండు మూడు రోజుల్లో తల్లిగూర్చి పడిన బాధంతా పూర్తిగా మరిచిపోయాడు. ట్రాన్స్‌ఫర్‌కోసం ప్రయత్నించి విజయం పొందాడు.

** ** **

కొన్నాళ్ళ తరువాత ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ పట్టుకొని, "నేను ట్రాన్స్‌ఫర్ అపడానికి ప్రయత్నించినా కుదరలేదు... తప్పనిసరిగా వెళ్ళవల ిసందే!" అన్నాడు.

"నువ్వు ఉద్యోగం మానే ిస అమ్మా, నువ్వు మాతో రండి!" అని కుమార్ అంటాడని రఘునాథం ఎదురుచూశాడు.

కాని వెళ్ళిపోయే రోజుమాత్రం, "నాన్న కిక్కడ ఉద్యోగం ఉంది. పైగా నువ్వీ ిస్థతిలో అంత దూరం రావటం కుదరదు. కాబట్టి, వీణ వాళ్ళ బామ్మగార్ని నీ పనులకు పంపుతాము. నెల నెలా డబ్బు పంపిస్తాను" అని తల్లితో చెప్పి బయటపడ్డాడు కుమార్.

తన కోరిక తీరినందుకు వీణకు సంతోషంగా ఉన్నది.

భార్యకోరిక తీర్చినందుకు కుమార్‌కీ సంతోషంగానే ఉంది.

కానీ, అప్పుడప్పుడూ పార్వతమ్మ వే సే పట్టెడు పాచి మెతుకులు తినే ఆ వీధి కుక్కమాత్రం-రేపట్నుంచి అవి ఏవరు ఆదుకుంటా రన్నట్లుగా, నాలుకనుండి చొంగ కారుస్తూ, రొప్పుతూ బాధగా చూస్తోంది. సరిగ్గా అదే సమయాన-నానాటికీ క్షీణించిపోతున్న మమతానురాగాలవలే సూర్యుడి వెలుగు కిరణాలు కూడా క్రమంగా అస్తమిస్తున్నాయి. ★